
स्टेट बैंक ऑफ हैदराबाद
STATE BANK OF HYDERABAD
गौरवशाली अतीत - उज्वल भविष्य Glorious Past-Brighter Future

# సిక్స్‌సిగ్మా

ఎన్.సూరి



''పగటి పూట సంసారం చేస్తే రాకాసి పిల్లలు పుడతారట తెలుసా?''

''నో ప్రాబ్లం.''

''ఇంకాస్సేపు పడుకోకపోయావా... రాత్రికెలాగూ నిద్దరుండదు కదా!''

''నో ప్రాబ్లం.''

''డిన్నర్ బాక్స్ రెడీ చేయలిందాకా... నీకు లేటైపోతోందేమో!''

''నో ప్రాబ్లం.''

"బాగా ఉక్కపోస్తోంది కదా!"

"నో ప్రాబ్లం."

"ఛ... మంచి మూడ్‌లోన్నప్పుడు పాడుచెయ్యకపోతే కాస్సేపు కోఆపరేట్ చేయొచ్చు కదా!"

"ఏంటి చేసేది... మిట్టమధ్యాహ్నం, నడివేసవి కూడా చూడకుండా మనసు పుట్టినప్పుడల్లా మనువాడతానంటే ఎల్లా?"

"అందుకని డ్యూటీ మానేసి వెన్నెల్లో నీతో ఆడుకోమంటావా?"

"ఎందుకు? సెలవురోజునే పెట్టుకుందాం పేరంటం... ప్రతిరోజూ ఎందుకంట?"

"ప్రతిరోజూ ఎక్కడ... మొన్న సండే తర్వాత ఇవ్వాళే కదా!"

"అయినా సరే... నాకు మాత్రం ఇబ్బందిగానే ఉంది. దీనికేదో సొల్యూషన్ ఆలోచించాలి."

" ఏంటది?"

"నేను మళ్లీ జాబ్‌లో జాయినైపోతా."

"ఆ పనిచేయ్... మా కంపెనీలో చేరు. అప్పుడైతే పట్టపగలు, మిట్టమధ్యాహ్నం అని నసపెట్టవు. అన్నింటికీ కన్వీనియంట్‌గా ఉంటుంది."

"కుదరదు."

"ఏం?"

"రాత్రి తొమ్మిదింటికే నిద్ర ముంచుకొచ్చేస్తుంది నాకు."

"అలా అయితే వీకెండ్‌లో నైటౌట్లు ఎలా చేస్తున్నావమ్మా?"

"అది వేరు.. ఇది వేరు. నాకైతే డేటైం జాబ్సే బెస్ట్."

"వాటిల్లో ఏముంది.... మూడు నాలుగు వేలకి మించి శాలరీ ఇవ్వరు."

"నో ప్రాబ్లం."

"నీకసలే డ్రైవింగ్ కూడా రాదు. ఆ ట్రాఫిక్‌లో బస్సులు ఎక్కి దిగి అలిసిపోతావ్."

"నో ప్రాబ్లం."

"ఏయ్! చెప్తే వినవేంటి... అలా అయితే సాటర్‌డే సండే తప్ప మనకి అస్సలు కుదరదు తెలుసా?"

"నో ప్రాబ్లం."

"ఆ సంగతి తర్వాత ఆలోచిద్దాం కానీ, ఉక్కపోస్తోందన్నావ్ కదా... కిటికీ మూసేసి ఏసీ వెయ్‌నా?"

"ఈ ఒక్కసారికీ నో ప్రాబ్లం."

వాళ్లిద్దరికీ పెళ్లి జరిగిన నాలుగో నెలలో ఆరోజు అలా మొదలైన చర్చ ఆ తర్వాత కూడా పదే పదే జరుగుతూనే ఉంది. చాలాసార్లు ఆమె సరదాగానే చెప్పి వదిలేసింది. కొన్నిసార్లు అతను చూద్దాం అంటూ తప్పించుకుని కిటికీ మూసి ఏసీ వేసేవాడు. కొన్నాళ్లకి ఆమె గట్టిగా పట్టుపట్టడం మొదలుపెట్టింది.

తత

పెళ్లికి ముందు తను చేసిన ఉద్యోగాన్ని ఎంతగానో ఇష్టపడిందామె. పెళ్లయ్యాక తానే కావాలని మానేసింది. ఇప్పుడెందుకో మళ్లీ చేరతానంటోంది. ఆమె అదే ఉద్యోగంలో చేరితే తనకు రెండు రకాలుగానూ పస్తులే. ఆ విషయం గట్టిగా తెలుసు కాబట్టే నెమ్మదిగా ఆమెను తన దార్లోకి తెచ్చుకోవడానికి ప్రయత్నాలు మొదలుపెట్టాడు.

"మాకు వారానికి అయిదు రోజులే ఆఫీసు."

"రోజుకి తొమ్మిది గంటలు అరవ చాకిరీ."

"ఏం కాదు ఫ్రైడేనాడు ఉల్లాసంగా పనిచేసేందుకు గాను బోల్డన్ని ఆటలాడిస్తారు. మండే నాడు హోం సిక్‌నెస్‌లాగా 'మండే ఇష్‌నెస్' ఉంటుంది కాబట్టి పెద్దగా పనిచేయకపోయినా పట్టించుకోరు."

"నెల చివర్లో టార్గెట్ పూర్తి చేయకపోతే తాట తీస్తారు."

"అలా అంటావేంటి... వీకెండ్‌లో సినిమాలు, షాపింగ్‌లు, పార్టీలు అన్ని ఖర్చులూ కంపెనీయే భరిస్తుంది తెలుసా?"

"ఎందుకు.:. చేస్తున్న గొడ్డుచాకిరీ అంతా తాగేసి మర్చిపోడానికా?"

"ఏం కాదు... స్టాఫంతా ఒకళ్లతో ఒకళ్లు తేలిగ్గా కలిసిపోడానికి."

"అంతే మరి ఇంట్లో వాళ్లతో ఫీలింగ్స్ పంచుకోవడానికి మనకి టైం ఎక్కడ? ఊరంతా మేలుకునే సరికి మనం నిద్దరపోతాం. మన మేలుకునే సరికి ఊరంతా గురకపెడుతుంది."

"దీసీజ్ టూ మచ్"


దర్శించండి! తరించండి!!

శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానము

ద్వారకాతిరుమల

చిన్నతిరుపతి

పశ్చిమగోదావరి జిల్లా ఫోన్: 08829 - 271427

Website: WWW.dwrakatirumala.org



ఈ పాదమే కదా యిలయెల్ల కొలిచినది
ఈ పాదమే కదా ఇందరనూ మ్రొక్కెడిది
ఈ పాదమే కదా ఈ బ్రహ్మ కడిగినది
ఈ పాదమే కదా ఎగసి బ్రహ్మాండమంటినది...!

భక్తులకు విజ్ఞప్తి:

దేవస్థానములో నిత్య అన్నదానము, గోసంరక్షణ పథకములు నడుపబడుచున్నవి. కావున దాతలు రూ.1,116/- ఆపై ఎంతైనా మొత్తమును కార్యనిర్వహణాధికారి, శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానము, ద్వారకాతిరుమల, ప.గో.జిల్లా వారికి డి.డి. లేదా చెక్కు ద్వారా పంపగలరు.

శ్రీ ఎస్.వి.సుధాకరరావు గారు
అధ్యక్షులు మరియు పొందరు ట్రస్టీ

శ్రీ ఎస్.వి.పి.జె. గోపాలరావు గారు
ఫౌండరు ట్రస్టీ

సి.ప్రేమ్‌కుమార్ బి.ఎ, బి.ఎల్
కార్యనిర్వహణాధికారి

स्टेट बैंक ऑफ हैदराबाद
STATE BANK OF HYDERABAD
वैभवशाली अतीत · उज्ज्वल भविष्य Glorious Past-Brighter Future

"ఓకే కాంప్రమైజ్."

నొప్పించడం ఆమె నైజం కాదు. మొండిగా వాదించడం ఆమె పద్ధతి కాదు. ఆరోజు సండేనే కాబట్టి చల్లపాటి వేళదాకా వాతావరణం చల్లగానే ఉంది. 'కర్డ్ నాకు పడదు వద్దంటూం'టే, 'వేసుకో ఒంటికి మంచిది... వేడి తగ్గుతుందం'టూ బలవంతంగా వడ్డించిందామె. తప్పదనుకుని కలుపుకుని ఒక్కో మెతుకూ లెక్కపెడుతూ అడిగాడ తను.

"ఇంతకీ ఏమంటావ్ నువ్వు?"

"నేను మీ కంపెనీలో చేరను."

"ఏం? మేమంతా చేయడం లేదా... అయినా నువ్వొక్కదానివేనా... ఇంకా బోల్డంతమంది లేడీసుంటారు."

దీనికి ఆమె సమాధానం చెప్ప లేదు. బదులుగా ఓ పేపర్ కటింగ్ చేతికిచ్చింది. ఓ తెలుగు దినపత్రిక లోని టాబ్లాయిడ్‌లో వచ్చిన ఆ క్రైం వార్తకు హెడ్డింగ్ ఇది.... 'బెంగుళూరు బిపిఓ ఉద్యోగిని ఉదంతంపై నగర ఉద్యోగినుల ఆందోళన'. రాత్రి సమయాల్లో మహిళా ఉద్యోగినులను ఇంటినుంచి ఆఫీసుకు, ఆఫీసు నుంచి ఇంటికి చేరవేసేందుకు రవాణా సౌకర్యం ఏర్పాటు చేసే సంస్థలు ఆ వాహనాల్లో తప్పనిసరిగా ఓ సెక్యూరిటీ గార్డును నియమించాలని భారత ప్రభుత్వ ఉత్తర్వు. కానీ ఆ ఆదేశాలను దేశంలో చాలా బిపిఓలు బేఖాతరు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇటీవల బెంగుళూరుకు చెందిన ఒక మహిళా ఉద్యోగినిపై ఆ నగర శివార్లలో క్యాబ్ డ్రైవర్ అత్యాచారానికి పాల్పడిన ఉదంతం వెలుగులో కొచ్చింది. ఈ సంఘటనపై హైదరాబాద్‌కు చెందిన పలువురు మహిళా ఉద్యోగినులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. - ఇదీ ఆ వార్త సారాంశం.

అయిష్టంగానే వార్త చదివి పక్కన పడేశాడతను.

'మా కంపెనీ అలాంటిది కాదులే' అని గొణుక్కుంటూనే లేచివెళ్లి చెయ్యి కడుక్కున్నాడు.


బ్రహ్మాస్త్రం వేసేశాక ఎంత గొప్ప యుద్ధమైనా ఆగిపోయి తీరాల్సిందే. అవతలవాడు ఓడిపోయానని ఒప్పుకుని సంధి చేసుకోవాల్సిందే. కానీ గెలిచిన వాడి లక్ష్యం అధికారం ఒక్కటే కాక ప్రేమ కూడా అయితే... ఓడిపోయిన వాడు చేయాలనుకున్నది కనీసం మరికొంత కాలం తన పట్టు నిలబెట్టుకోవడం అయితే....

"ఏం చెయ్యను అయితే..." అమాయకంగా ఫేస్‌పెట్టి అడిగిందామె.

"ఏముంది చెయ్యడానికి... నెక్స్ట్ మంత్ చూద్దాంలే"

ముప్ఫై ముప్ఫై ఒక్క రోజులకి ఓ నెక్స్ట్ మంత్ చొప్పున ఆరు నెక్స్ట్ మంత్‌లు గడిచిపోయాక ఆమె ఉద్యోగంలో చేరిపోయింది. ఇది జరిగిన కొన్ని నెక్స్ట్ మంత్‌ల తర్వాత ఒకానొక శుక్రవారం... జూలై 4వ తేదీ. అమెరికాకు స్వాతంత్ర్యం సిద్ధించిన రోజు. అమెరికా పౌరులు, అక్కడుండే ఎన్ఆర్ఐలతో పాటు ఇక్కడ భరతజాతి బిడ్డలైన బిపిఓ ఉద్యోగులు కూడా ఉత్సాహంతో జరుపుకునే పండుగ రోజు. సెలవు రోజు.

పొద్దున్నే పదకొండున్నరకల్లా నిద్దర లేచేసరికి ఎదురుగా స్టిక్కర్ అతికించి ఉంది. అందులో ఇలా ఉంది...



*కళా!*

కాఫీ కలపడం కుదరలేదు. ఫ్రిజ్‌లో పాలున్నాయి. మానెయ్‌కుండా కాఫీ కలుపుకుని తాగేయ్. టేబుల్ మీద లంచ్ రెడీగా ఉంది.

– నీ పూర్ణ

ఛస్ అనుకుంటూ పక్కమీంచి లేచాడు కళాధర్. ప్రతిరోజూ ఇదే గొడవ. ప్రతి సాయంత్రం ఎంతో బతిమాలుతూ 'కాఫీ ప్లీజ్' అంటూ అందంగా తాను స్టిక్కర్లు అతికించిన పెట్టినచోట తెల్లారేసరికల్లా 'సారీ' స్టిక్కర్లు దర్శనమిస్తాయి. 'తెల్లవారక ముందే లేచి సవాలక్ష పనులు చేస్తున్నా' అని చెప్పడం సరే, ఈ ఒక్కపనికీ ఎందుకంత బద్ధకం అంటే, 'ఒక్క పనే కదా నువ్వు చేసుకోకూడదా' అనే సమాధానం వస్తుంది. నిద్ర లేవగానే కాఫీ పడితే ఒక్క పనేంటి వంద పనైనా ఒంటిచేత్తో చేసేయొచ్చు.

బెడ్రూంలోంచి బాత్రూంలోకి వెళ్లేసరికి అక్కడో వంద కంప్లైంట్లున్నాయి. పగలంతా పనిగట్టుకుని ఇల్లంతా వెతికితే మొత్తం వెయ్యి కంప్లైంట్లు కనిపించాయి.

ఆ సాయంత్రం ఇంటరాగేషన్ మొదలైంది.

"థౌజెండ్ టైమ్స్ చెప్పాన్నీకు... అలా స్టిక్కర్లు అతికించొద్దని."

"లేకపోతే ఎలా... నిదర మంచంమీంచి సరాసరి పొదుగు దగ్గరకి పరిగెత్తే లేగదూడలా ఫ్లాస్కు దగ్గరకి పరిగెడతావుగా."

"నేను చెప్పేది బెడ్రూంలో స్టిక్కర్ల గురించి కాదు... బాత్రూంలో వాటిని గురించి."

"ఓ అవా..."

"అవే... ఒళ్లు తుడుచుకుంటూంటే భుజానికో, ఛాతీకో అంటుకుపోవడం.... రోడ్డుమీది కెళ్లాక ఎవళ్లో ఒకళ్లు చూసి నవ్వడం."

"స్నానం ఒంటికి చేసినప్పుడు తుడుచుకోవడం కూడా ఒళ్లే తుడుచుకోవాలి. గోడలన్నీ ఎవరు తుడవమన్నారు నిన్ను?"

"కుళ్లు జోకులెయ్యకు... ఒళ్లు మండుతుంది."

"టేకిటీజీ"

"విడిచేసిన బట్టలన్నీ బాత్రూంలోనే వదిలేస్తే వాసనొచ్చేస్తుంది... తీసి వాషింగ్ మెషీన్‌లో వెయ్యమని టెన్ థౌజండ్ టైమ్స్ చెప్పాన్నీకు విన్నావా... టింగురంగా అని నువ్వు స్నానం చేసి వెళ్లిపోతే ఈ చాకిరీ అంతా నాకా?"

"టేకిటీజీ"

"పాలవాళ్లు, లాండ్రీబిల్లు అన్నీ నువ్వు ఇంట్లో ఉన్నప్పుడు పెట్టుకో.... నన్ను మాత్రం మాంచి నిద్దట్లో లేపితే తిక్కలేచి పోతుంది."

"టేకిటీజీ"

"ఏంటి ఈజీ... నువ్వు అలిసిపోయి పడుకున్నప్పుడు ఎవరైనా డిస్టర్బ్ చేస్తే తెలుస్తుంది."

"ఎవ్వరూ చెయ్యలేదా... నిన్న మధ్యాహ్నం"

"అదా ఆ టైంలో నువ్వు జనరల్‌గా రావు... నాకోసమే వచ్చావనుకుని..."

"తర్వాతైనా చెప్పాను కదా.... విడిచి పెట్టావా?"

"టేకిటీజీ"

"పొద్దున్నే పనిటైంలో నీ కాఫీకి పాలు పట్టుకు రావడం కుదరదు... కావలిస్తే పాలు తెచ్చుకోమని లక్షసార్లు చెప్పాన్నీకు."

"టేకిటీజీ"

"ఇలా తేరగా సెలవు దొరికినప్పుడైనా బైటికెళ్దాం. నేనొచ్చేసరికి రెడీగా ఉండమని చెప్పాను. ఎప్పుడైనా తీసుకెళ్లావా?"

"టేకిటీజీ"

"ఇంకేంటి త్వరగా తెములు."

स्टेट बैंक ऑफ हैदराबाद
STATE BANK OF HYDERABAD
वैभवशाली अतीत - उज्ज्वल भविष्य Glorious Past-Brighter Future

"ఇవాళ కుదరదులే. కాస్సేపట్లో కంపెనీ తరపున ఓ పార్టీకి వెళ్లాలి. మనం రేపెళ్దాం."

★★★

వేదిక భాగ్యనగరంలో కళాధర్ పనిచేస్తున్న కంపెనీ తరపున అమెరికన్ ఇండిపెండెన్స్ డే సెలబ్రేషన్స్ జరుగుతున్న ఓ ఫైవ్‌స్టార్ హోటల్లోని బార్. తెలుగు కుర్రాళ్లంతా కలిసి ఓ గ్యాంగ్‌లా కూర్చుని మందు కొడుతున్నారు. వాళ్ల మధ్యలోకి జొరబడ్డాడు మూర్తి. కుర్రాడేం కాదు... వయసు నలభై, నలభై అయిదు మధ్య. ఆ కంపెనీలో సీనియర్ ఎవిపిల్లో (అసిస్టెంట్ టు వైస్‌ప్రెసిడెంట్) అతను కూడా ఒకడు. వర్క్ విషయంలో విలన్‌లా ఉంటాడు. బ్రేక్ టైంలో కమెడియన్‌గా మారిపోతాడు. నిజానికి అతనూ ఓ హీరోనే.

"విస్కీలో సోడా ఎందుకు కలుపుతారా"

"ఏదో వేణ్ణీళ్లకు చన్నీళ్లు తోడు."

మూర్తి జోక్‌మీద జోక్ కట్ చేస్తున్నాడు. అందరూ ఎంజాయ్ చేస్తున్నారు. మొదటి మూడు రౌండ్లు వాతావరణం బాగానే ఉంది. మూడో రౌండ్ తిరిగే సరికి టాపిక్ రూట్ మారింది. ఉన్నట్టుండి మూర్తి మొదలుపెట్టాడు.

"అక్వైర్డ్ ఇమ్యూనో డెఫిషియన్సీ సిండ్రోమ్ - ఎయిడ్స్ గురించి మీకేమన్నా తెలుసా?"

"దాని గురించి ఇప్పుడొద్దు సార్!" అందరూ ఒక్కుమ్మడిగా గోలపెట్టారు.

"పోనీ డిన్స్ సిండ్రోమ్ గురించి తెలుసా?"

"నో సర్"

"డిన్స్ అంటే 'డబుల్ ఇన్‌కం నో సెక్స్ సిండ్రోమ్' దీనికి మందుల్లేవు. నివారణ కూడా లేదు."

"......"

"నార్త్ ఇండియాలోని చాలా సిటీల్లో ఎయిడ్స్ కంటే డిన్స్ పేషెంట్లే ఎక్కువట. అక్కడ ఈ వ్యాధి ముదరకుండా ఆపేందుకు ఓ మందు కనిపెట్టారట... ఏంటో తెలుసా?"

"......"

"రొమాన్స్ ఇంటికి మాత్రమే పరిమితం అనే షరతును వాళ్లు సడలించేశారు. అనుభవాల కోసం అర్రులు చాచే అవసరం వాళ్లకు లేదు... ఎంచేతంటే రెండు వైపులా ఆదాయమే కదా! అమెరికా వాడు తన లక్ష్యం ప్రకారమే భారతీయులకు కన్స్యూమరిజం నేర్పేశాడు. ఇప్పుడు మనవాళ్లు ఏదైనా మార్కెట్లోనే కొనుగోలు చేస్తున్నారు.


ఫ్రెండ్స్! ఈరోజు భారతదేశంలో కేవలం అమెరికా బిపిఓల్లోనే తొమ్మిదంటే తొమ్మిదే నగరాల్లో ఒక్క ఐటి, ఐటి ఎనేబుల్డ్ సర్వీస్‌ల్లో కేవలం ప్రముఖమైన పది బిపిఓల్లో మాత్రమే పనిచేస్తున్న





# సినిమా - జీవితం

కాకతాళీయమే అయినా కొన్ని సంఘటనలు చాలా విచిత్రంగా అనిపిస్తాయి. మహామంత్రి తిమ్మరుసు సినిమాలో రాయలవారికి హఠాత్తుగా పుత్రవియోగం కలుగుతుంది. ఆ సన్నివేశాల చిత్రీకరణ జరిగిన కొద్ది రోజులకే తారకరాముని పెద్ద కుమారుడు రామకృష్ణ మశూచి వ్యాధి పాలబడి కన్నుమూశాడు. తిమ్మరుసు సినిమాలో కుమారుడు తిరుమల రాయలు పుట్టినరోజునాడు రాయలవారు బిడ్డ దగ్గరకు వచ్చి తనయుణ్ణి సంతృప్తిగా చూసుకుని ముద్దాడి శిరస్సున అక్షతలు చల్లి ఆశీర్వదించి యుద్ధానికి వెళ్లిపోతాడు. తండ్రి వెళ్లిన కొద్ది గంటల వ్యవధిలోనే హంవీరుని కుట్రకు ఈ పిల్లవాడు అసువులు బాస్తాడు. విషయం తెలుసుకుని తిరిగివచ్చిన రాయలు కుమారుని మృతదేహాన్ని చూసేందుకు తిరస్కరిస్తాడు. చివరిసారిగా తను చూసిన ముద్దుల రూపమే తన మనసునిండా పరుచుకుని వున్నదని, విషప్రయోగం బారినపడిన ఈ పార్థివశరీరాన్ని చూస్తే ఇక జీవితమంతా ఆ వదనమే కళ్లముందు వుంటుందంటూ, ఖనన కార్యక్రమాలన్నీ మిగతావారినే పూర్తి చేయవలసిందిగా కోరతాడు. ఈ సన్నివేశాన్ని ఫిబ్రవరి నెలలో చిత్రీకరించారు. ఆ తరువాత మే నెలలో నందమూరి పెద్దకుమారుడు రామకృష్ణ సెలవులకని స్వంతవూరు నిమ్మకూరుకు నాయనమ్మ, తాతయ్యలతో బయలుదేరాడు. సాగనంపడానికి బయటకు వచ్చారు తారకరాముడు, బసవతారకం. కారులో కూచున్న రామకృష్ణకు ఏమనిపించిందో ఏమో దిగివచ్చి తల్లిదండ్రుల కాళ్లకు నమస్కరించి మళ్లీ వాహనం ఎక్కి వెళ్లిపోయాడు. ఆ క్షణాన ఆ తల్లి గుండెకు తెలియదు, అదే చివరి చూపని. నిమ్మకూరు వెళ్లిన రామకృష్ణ మశూచి వ్యాధిబారినపడి మూడు వారాల వ్యవధిలోనే కన్నుమూశాడు. మద్రాసులో షూటింగులో వున్న తారకరామునికి ఈ విషయం తెలిసింది. నాగయ్య, నాగిరెడ్డి-చక్రపాణి, బి.ఎన్.రెడ్డి, కె.వి.రెడ్డివంటి పెద్దలంతా వచ్చి ఆయన్ని ఊరడించారు. చిత్రం.... తారకరాముని కంట నీరు లేదు. ఆయన చాలా గంభీరంగా వున్నారు. నిమ్మకూరు ప్రయాణానికి కారు సిద్ధమవుతున్నది. మేకప్‌గదిలోకి వెళ్లి నందమూరి రంగు తుడిచేసుకుంటున్నారు. ముఖానికి నేప్‌కిన్ కప్పుకుని రంగు తుడవబోతున్న మనిషి అప్పుడు ఒక్కసారిగా బద్దలయ్యారు. ఆ నేప్‌కిన్‌లోనే ముఖం దాచుకుని పొగిలిపొగిలి ఏడ్చారు. ఓదార్చడం ఎవరివల్లా కాలేదు.



అంతా నిమ్మకూరు వెళ్లారు. పిల్లవాడిని చివరిసారిగా చూడమన్నారు పెద్దవాళ్లు. నందమూరి నోటినుంచి మళ్లీ అవే మాటలు. వూరు వెడుతూ కారు దిగివచ్చి ఎంతో వినయంగా తమ కాళ్లకు నమస్కరించిన ఆ ముద్దులరూపమే నా మనసునిండా పరుచుకుని వుంది. మశూచితో ఛిద్రమైన ఈ రూపాన్ని తను చూడలేనని, జీవితమంతా ఆ వదనమే జ్ఞాపకం వుండిపోతుందంటూ, మిగతా కార్యక్రమాలు మీరే నిర్వహించమని పెద్దలను కోరారు. సినిమా జీవితం కాకపోవచ్చు. కానీ, జీవితంలో మాత్రం అప్పుడప్పుడూ సినిమా తొంగి చూస్తుంటుంది.

భారతీయ ఉద్యోగుల సంఖ్య 5,87,512 (2006వ సంవత్సరం అంతానికి) ఈ సంఖ్య ఏటా మూడు లక్షలు చొప్పున పెంచుకుంటూ పోవాలని వాళ్ల లక్ష్యం. కాల్‌సెంటర్లు, డేటా ఎంట్రీ ఇలా బిపిఓలు అందిస్తున్న సర్వీసులు ఇంకా పదకొండు ఉన్నాయి. ఇంకా దాదాపు పదిహేను నగరాల్లో ఇలాంటి బిపిఓలు నెలకొల్పాలనే ప్రతిపాదనలున్నాయి. ఈ లెక్కన చిన్నాచితకా, అడ్డగోలు కంపెనీలతో కలుపుకుంటే బిపిఓల్లో పనిచేస్తున్న భారతీయుల సంఖ్య తేలాలంటే మరోసారి సెన్సస్ లెక్కలు సరిచేయాలి. అప్పుడు బ్రిటీష్ రాణి ఇంగ్లండ్‌లో ఉంటూనే భారతదేశాన్ని రాజకీయంగా పాలించింది. ఇప్పుడు అమెరికా వాడు అక్కడ ఉంటూనే మనల్ని ఆర్థికంగా పాలిస్తున్నాడు. పరాయి దేశాలకు వలస వెళ్లే అవసరం తగ్గింది సరే, పడిపోతున్న మన ధర నిర్ణాయక శక్తిని గురించి ఆలోచించారా? అప్పనంగా మననుంచి బిలియన్ల కొద్దీ డాలర్లు పిండుకుంటున్నాడు. ఇంకా బరిలో ఉన్న మిగిలిన దేశాలు, వాటిలో భారత్‌కు దక్కే వాటాల లెక్కలు తెలిస్తే సగటు భారతీయ పౌరుడు పగలు కూడా పడుకోవడం మానేస్తాడు.''

మూర్తి తత్త్వమే అంత. తాగేసి తెలుగులో దిగితే ఎవర్ని తిడతాడో, ఎందుకు తిడతాడో తెలీదు.

''బిపిఓలు భారత్‌కు చేరి పదేళ్లు దాటిపోయింది. ఇదివరకు మన కుర్రాళ్ల కల డైరెక్టుగా విమానంలో అమెరికా. ఇప్పుడు మొదటి మజిలా బిపిఓల్లో వేస్తున్నారు... అదే తేడా! చేరువలో ఉన్న ఉపాధి అవకాశాలు వదిలేసుకోమనడం లేదు. వాటితో పాటే వచ్చే సామాజిక సమస్యల్ని కూడా గుర్తించాలి.... వాటిని నివారించాలనే స్పృహ మీకు మరోవిధంగా ఉపాధి చూపెట్టలేక ఈ రొంపిలో దింపుతున్న ప్రభుత్వాలకు, మిమ్మల్ని ఈ ఉద్యోగాలకు తరిమే తల్లిదండ్రులకు, చేర్చుకునేవాళ్లకు కాదు ఉండాల్సింది. రేపు మీది. ఆలోచన మీది.... అనుభవం మీది. ఫలితం ఏదైనా మీదే!''

సరదాగా ఉన్న పార్టీనంతా మూర్తి పాడుచేశాడని కుర్రాళ్లంతా ఓ పక్క సణుక్కుంటున్నారు. ఈలోపు ఎవరో అందించారు....''

''సర్ సర్దార్జీకా బారా బజ్‌గయా.''

''ఓహ్... సారీ ఇన్ ద నేమ్ ఆఫ్ సర్దార్జీ, ఫర్ ది హెల్త్ అండ్ వెల్త్ ఆఫ్ యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా... చీర్స్''

అందరూ గ్లాసులు మరోసారి కలుపుకున్నారు. ఎక్కడివాళ్లక్కడ దూరంగా జరిగి సీరియస్‌గా మందు కొట్టడం ప్రారంభించారు.

ప్రతిరాత్రి పన్నెండు గంటల ప్రాంతంలో హడావుడిగా పనిచేస్తున్న కుర్రాళ్లని కలుపుకుని వెళ్లి హ్యాపీగా దమ్ముకొట్టి రావడం మూర్తికి ఓ హాబీ. 'సర్దార్జీ కా బారా బజ్‌గయా' అనేది అతను పాపులర్ చేసిందే. దాని అర్థమేమిటో మాత్రం చాలామందికి చెప్పలేదు. తెలిసిన వాళ్లకు తెలుసు.

''అది ఏమిటి సార్?'' అని ఇవాళే మొదటిసారి అడిగాడు కళాధర్.

''చెప్తాను గానీ, నీకు పెళ్లైందా?'' ఎదురు ప్రశ్న వేశాడు మూర్తి.

''సార్! నా పెళ్లి రిసెప్షన్‌కి మీరు వచ్చారు...''

''ఓయ్యస్... గుర్తొచ్చింది'' అంటూ చేతిలో విస్కీని కొద్దిగా సిప్ చేస్తూ అడిగాడు మూర్తి, ''ఎలా ఉంది మ్యారీడ్ లైఫ్?''

''ఓకే సార్'' మనసు ఓ పక్కన మూలుగుతున్నా మొహంలో మాత్రం అది తెలీనీకుండా జాగ్రత్త పడ్డాడు కళాధర్.

''ఊ... నాకు తెలుసు. మీలాంటి వాళ్లకోసమే ఆ పన్నెండు గంటల మంత్రం కనిపెట్టింది'' గొప్ప సీక్రెట్ విప్పబోతున్నట్టు ఎక్స్‌ప్రెషనిచ్చాడు మూర్తి.

''ఏంటి సార్ అది...'' కుతూహలంగా ముందుకు జరిగాడు కళాధర్.

''ఏం లేదు... రాత్రి పన్నెండు గంటలయ్యే వరకు సర్దార్జీ రొమాన్స్ చెయ్యడు. అది వాళ్ల మతాచారం. ఇది పెద్ద జోక్‌లాగా నార్తిండియాలో చెప్పుకుంటారు. కానీ ఇందులో ఓ ఆరోగ్య సూత్రం ఉంది... సుష్టుగా భోంచేసిన వెంటనే బరిలో దూకేస్తే పొట్ట వచ్చేస్తుంది. ఇంకా బోల్డన్ని ఆరోగ్య సమస్యలు వస్తాయి. అదీకాకుండా రాత్రి పన్నెండు గంటల ప్రాంతంలో నేచురల్‌గా వచ్చే శృంగార భావనలు చాలా బలంగా ఉంటాయి. వాటన్నింటినీ ఒక్క సిగరెట్‌తో బూడిద చేయడానికే ఆ టైంలో మిమ్మల్ని బైటికి పిల్చుకెళ్తూ ఉంటాను.''




स्टेट बैंक ऑफ हैदराबाद
STATE BANK OF HYDERABAD
वैभवशाली अतीत - उज्ज्वल भविष्य Glorious Past-Brighter Future

"వెరీ నైస్ సార్" అన్నాడు కళాధర్ ఏమనాలో తోచక.

"ఏంటి నైస్ నీ బొంద. మీ రొమాంటిక్ లైఫ్ కాలి బూడిదైపోతోందిరా అంటే అర్థమై చావదా మీకు?" ఒక్కసారిగా విసుక్కున్నాడు మూర్తి. గబగబా సీసాలో విస్కీ గ్లాసులో ఒంపుకుని గటగటా తాగేశాడు.

ఏం మాట్లాడాలో అర్థం కాలేదు కళాధర్‌కి. బ్లాంక్‌గా కూర్చున్నాడు.

"ఇంతే... ఈ వయసులో నిర్ణయం తీసుకోవడం చేతకాదు. తీరా నిర్ణయం తీసుకునే సరికి కాలం దాటిపోతుంది. అర్థంకాని ఓ కారణంతో నా జీవితం ఛిద్రమైపోయింది. మిస్టర్ కళాధర్.... నా కథ చెబుతా వింటావా?"

"చెప్పండి సార్."

తాగడం కంటిన్యూ చేస్తూనే చెప్పుకొస్తున్నాడు మూర్తి.

"అసమర్థుడైన కొడుకు, అవకరం కలిగిన కూతురు ఉన్న తల్లిదండ్రుల కంటే దురదృష్టవంతులు లోకంలో ఉండరు. మాకున్నది ఒక్కతే కూతురు. ఆమె పుట్టిన దగ్గర నుంచి ఇప్పటి వరకు పన్నెండేళ్లుగా ప్రతి ఏడాది వైద్యం కోసం లక్షలు ఖర్చు చేశాను. 'ఈ జబ్బు నయం అవదండీ' అని ప్రతి డాక్టరూ వాడి దగ్గరనుంచి వచ్చేసే చివరిరోజునే చెబుతాడు. డబ్బుకోసంకాదు... నా కూతురు బాగుపడితే అంతే చాలనుకున్నాను. 'బాగు పడితే మాత్రం అందరు ఆడపిల్లల్లా ఉండగలుగుతుందా... ఈ పిల్లకి చదువు చెప్పిస్తావా... పెళ్లి చేస్తావా... ఎందుకొచ్చిన పిచ్చి? అలాగే ఉండనీ. బతికినంత కాలం హాయిగా బతుకుతుంది.... ఈ సిరంజిల నొప్పులు, ఆపరేషన్ల బాధలు లేకుండా' అని తలొకళ్లూ తలో మాటా చెప్పవచ్చే వాళ్లే. కానీ మా ఆరాటం మాకు ఉంటుంది కదా!"

"అయామ్ వెరీ సారీ సార్."

"ఆ పిల్ల అలా అయినందుకు కాదయ్యా నా బాధంతా. దాన్ని బాగుచేయాలనే ప్రయత్నం అంతా నా ఒక్కడి చేతిలోనే జరిగితే ఓడిపోయినందుకు నన్ను నేనే శపించుకునేవాణ్ణి. కానీ ఇందులో ఇద్దరు తల్లుల శ్రమ కూడా వృథాగా పోతోంది. నాతో పాటు డబ్బు గడించేందుకు నా భార్య రాత్రింబవళ్లు కష్టపడుతోంది. జబ్బుపిల్లను కంటికి రెప్పలా కాపాడేందుకు వయసు పైబడిన నా కన్నతల్లి శ్రమిస్తోంది. ఒక్క కొడుకుంటే.. కనీసం మరో కూతురైనా ఉంటే కొంత ప్రశాంతిగా ఉండేదేమో... కానీ ఆ అవకాశం లేదు."

"అదేమిటి సార్..."

"నిజం చెప్పనా కళాధర్.... మేమిద్దరం కలిసి పన్నెండేళ్లయింది."

చివరి వాక్యం పూర్తి చేయడానికి ముందే మూర్తి లేచి వెళ్లిపోవడానికి సిద్ధపడుతున్నాడు. తూలిపడబోతుంటే పట్టుకుని కారు దాకా సాయం వెళ్లాడు కళాధర్. దారిలో ఏదో ప్రేలాపనలా అడిగాడు మూర్తి....

"నీ రొమాంటిక్ లైఫ్ డిస్టర్బ్ అవుతోంది కదూ!"

"....."

"తొందరగా పరిష్కారం చూసుకో... పక్కదోవ పట్టకు."

"అలాగే సార్."

కారు బయలుదేరబోతూ ఉంటే దాదాపు స్పృహ తప్పిపోతూ అడిగాడు మూర్తి....



"నీకు సిక్స్ సిగ్మా గురించి తెల్సా.... సిక్స్ సిగ్మా."

మూర్తి కారు వంకే చూస్తూ అతను చివ్వరిగా అన్న పదాన్ని గుర్తుంచుకునే ప్రయత్నం చేశాడు కళాధర్....

"సిక్స్ సిగ్మా"

★★★

సమస్యలు రెండు రకాలు... తెచ్చి పెట్టుకునేవి, వచ్చిపడేవి.

'మా అన్నయ్య రమ్మన్నాడు వెళ్దాం' అని పూర్ణ ముద్దుగా పిల్చినప్పుడు వెళ్లినా పోయేది. 'ఆ... నువ్వెక్కడికంటే అక్కడికి నీ వెంటే తోకాడించుకుంటూ వస్తాననుకున్నావా' అని గీరపోతే ఇప్పుడు ఇబ్బందైపోతున్న దెవళ్లకి?

బామ్మర్ది దగ్గరికెళితే మంచి విందు చేస్తాడు. మంచి పక్క వేయిస్తాడు. మహరాజులా చూస్తాడు. క్యాజువల్ వచ్చిన వీకెండ్ ఖుషీఖుషీగా ముగిసేది. అవన్నీ వదిలేసి నేను రాను అని తా కొట్టేసి కూచున్నాడు.

'అదేం కాదులే. నీకేమో భయంకరమైన హ్యాంగోవర్... ఆ ముక్క తెలిస్తే మా అన్నయ్య ముక్క చీవాట్లేస్తాడని భయం' అంటూ ఆఖరికి కంటికి రెప్పలా కాపాడుకున్న రహస్యం కాస్తా బద్దలుకొట్టేసి చక్కా పోయింది. అవమానానికి తోడు తలనొప్పి. ఇలాంటి రెండు పెద్దపెద్ద సమస్యల్తోటి రెండురోజులు గడపాలని రాసిపెట్టి ఉంటే ఎవడు కాపాడతాడు?

బాధ తీవ్రంగా ఉన్నప్పుడు మనసు వేరే విషయాలపై లగ్నం చేస్తే నొప్పి చేత్తో తీసినట్టు ఎగిరిపోతుంది. ఎదురుగుండా వీక్లీ కనిపించింది. నాలుగు పేజీలు తిరగేసేసరికి కనిపించింది....

"సంపన్న దేశాల్లోని ప్రజలు అధికశాతం సెక్స్ చేయడం కంటే చూడడానికే ఎక్కువ ఇష్టపడుతున్నారట. దీనికి వాళ్లు చెబుతున్న కారణం, తగినంత టైం దొరక్కపోవడమే. ఇటీవల ఓ అంతర్జాతీయ పరిశోధక సంస్థ జరిపిన పరిశోధనలో వెల్లడైన తాజా సంగతులివి...."

ఇంక ఆ మ్యాగజైన్ చదవబుద్ధేయలేదు. అసలిలాంటి వాటన్నింటికీ మంచి మందు మ్యూజిక్. మెలోడీ ఉన్న మ్యూజిక్‌కు జబ్బులు పోగొట్టే శక్తి ఉంది అనే గొప్ప సత్యం గుర్తుకు వచ్చినవాడై మ్యూజిక్ సిస్టం ఆన్ చేశాడు కళాధర్.

కిషోర్‌దా పాటలు వింటూ హమ్ చేసుకుంటూంటే మనసు ఎక్కడికో పోతుంది. మొదటి పాట అయిపోయింది. రెండోపాట మొదలైంది.

'తుమ్ ఆగయే హో నూర్ ఆగయా హై' - ఆంధీ సినిమాలో పాట వస్తోంది. కళాకు ఎక్కువ ఇష్టమైన పాటల్లో అదొకటి. యథాలాపంగా హమ్ చేస్తుంటే కళ్లముందు ముసలి వేషాల్లో సంజీవ్‌కుమార్, సుచిత్రాసేన్ కనిపించారు. కాపరం కంటే కెరీరే ఇంపార్టెంట్ అనుకుని పంతాలు పట్టి విడిపోయిన జంట వృద్ధాప్యంలో తిరిగి కలుసుకున్నాక పాడుకునే పాట అది. లీలగా ఈ సంగతులన్నీ జ్ఞాపకం వస్తుంటే తన భవిష్యత్తు కళ్లముందు కనిపించింది. ఛత్ అనుకుంటూ మ్యూజిక్ ఆఫ్ చేశాడు.

అప్పుడు గుర్తుకొచ్చింది సడెన్‌గా! నిన్నరాత్రి వెళ్లిపోతూ మూర్తి అన్నమాట.

సిక్స్ సిగ్మా!

ఏమయ్యుంటుందది? బాగా పరిచయం ఉన్న పదంలాగే ఉంది. కానీ సరిగ్గా జ్ఞాపకం రావడం లేదు. గబగబా పుస్తకాల రాక్‌లో వెతికితే మేనేజిరియల్ టెక్నిక్స్‌లో సిక్స్‌సిగ్మా గురించి ఇలా ఉంది.

"సిక్స్ సిగ్మా అనేది ఒక వస్తువు తయారీలో ప్రతిదశలో సంభవించే నాణ్యతా లోపాలను, ఇతర లోపాలను అరికడుతూ మెరుగైన ఉత్పత్తులను అతివేగంగా రూపొందించేందుకు మేనేజ్‌మెంట్ వాడుకునే టెక్నిక్స్‌లో ఒకటి. నిర్వచించు, కొలత వెయ్యి, విశ్లేషించు, మెరుగు పరుచు, పట్టు సాధించు ఈ అయిదు అంశాల కలయికతో అంతిమంగా

ఉత్తమ ఫలితం సాధించు. ఇదే సిక్స్‌సిగ్మాను ప్రయోగించే విధానం. టిక్యుఎమ్, లీన్ ప్రాజెక్టలలోని లోపాలను అధిగమిస్తూ రూపొందిన సిక్స్‌సిగ్మా మెథడాలజీ ఇప్పుడు ప్రపంచంలోనే నెంబర్ వన్ పొజిషన్‌లో ఉంది.''

–సిక్స్‌సిగ్మాకు రొమాంటిక్ లైఫ్‌కు సంబంధం ఏదైనా ఆ పుస్తకంలో ఉంటుందేమో అని వెతకబోయి తన తెలివితక్కువకి తనే నవ్వుకున్నాడు. మూర్తిగారు చెప్పినదానికి, టెక్నికల్‌గా సిక్స్‌సిగ్మా అర్థానికి ఎలాంటి సంబంధం లేదు. మరోరకంగా ఆలోచించి చూడాలి.

సిగ్మా అంటే స్టాటిస్టిక్స్‌లో 'కూడిక' అని చదివినట్లు గుర్తు. దానికిముందు ఈ సిక్స్ ఎందుకు? ఎన్నిరకాలుగా ఆలోచించి చూసినా మూర్తి తనకు దీనిని గురించి ఎందుకు చెప్పాడో బోధపడలేదు కళాధర్‌కి.

హేంగోవర్ మీద ఉన్నప్పుడు హెవీ ఆలోచన్లు పనికిరావు. ఆలోచనలన్నీ ఆగిపోయి మెదడు మొద్దుబారిపోవడానికి ప్రపంచం మొత్తం మీద ఒకే ఒక్క సాధనం ఉంది.... టెలివిజన్.

కాస్సేపు అటూ ఇటూ తిరిగి మరో దిక్కు తోచకపోవడంతో ధైర్యం చేసి టీవీ పెట్టేశాడు. వరసపెట్టి అన్నింట్లో సీరియల్సే! అర్ధరాత్రి కావస్తున్నా ఏడుపుగొట్టు సీరియళ్ల రేవేస్తున్న శాటిలైట్ చానెళ్ల టేస్టుకి జోహారులర్పిస్తూ, ఒక్కో చానల్ స్కిప్ చేస్తూ ఒక్కచోట సడెన్ బ్రేక్ వేసినట్లు ఆగిపోయాడు.

'ఫ్యామిలీ' సమస్యలపైన ఎవరో ఆండ్రాలజీ డాక్టర్ హోమ్లీ సమాధానా లిస్తున్నాడు. చాలా సమస్యలు పాతవే... సమాధానాలూ పాతవే. కానీ వాటిని ఆయన చెబుతున్న విధానం కొత్తగా ఉంది. ప్రోగ్రాం ఆసక్తికరంగా ఉంది. చూడగా చూడగా అనిపించింది కళాధర్‌కి. 'ఒక్కసారి ఈయన్ని కలిస్తే నా ప్రాబ్లంకీ ఓ దారి దొరుకుతుందేమో!'' ప్రోగ్రాం చివ్వరికంటా చూశాడు. ఆఖర్న డాక్టర్ పేరు వచ్చింది. డాక్టర్ ఎన్. ఉపేంద్రకుమార్. మీ సమస్యలు రాయండంటూ ఆ చానల్ వాళ్లు తమ అడ్రస్ ఇచ్చుకున్నారు. అన్నింటికంటే చివర్న డాక్టర్ సొంత వెబ్‌సైట్ యుఆర్ఎల్ రాసి ఉంది.

ఇంకేం కావాల్సిన క్లూ దొరికింది. వెంటనే నెట్ ఆన్‌చేస్తే సైట్లో డాక్టర్ ఉపేంద్రకుమార్ క్లినిక్ అడ్రస్, ఇంటి అడ్రస్ కొన్ని ల్యాండ్‌లైన్ నెంబర్లు ఉన్నాయి. రాత్రి తెల్లవార్లూ ఆ సైట్లో నింపిన సెక్సాలజీ సంగతులన్నీ చదువుతూ గడిపేశాడు కళాధర్. తెల్లారింది.

ఆదివారం అని కూడా చూడకుండా క్లినిక్ మూసివుంటే ఇంటి అడ్రస్ కనుక్కుని మరీ వెళ్లి పొద్దున్నే తలుపు తట్టేశాడు. థాంక్ గాడ్... డాక్టర్ ఇంట్లోనే ఉన్నాడు. పైపెచ్చు సెలవు పూటా సతాయిస్తున్నావని విసుక్కోకుండా నవ్వుతూ డ్రాయింగ్ రూంలోకి తీసుకువెళ్లి, టీ ఇచ్చి విషయం ఏంటని కనుక్కున్నాడు. ఇతగాడు ఉన్నదున్నట్టు చెప్పేశాడు. అంతా విన్నాక డాక్టర్ కౌన్సిలింగ్ మొదలుపెట్టాడు.

''పొద్దున్నే సూర్యుడు ఉదయించడాన్ని మన డాబా మీదెక్కి చూడ్డానికి, సినిమాలోనో, ఫోటో లోనో సన్‌రైజ్ చూడ్డానికి చాలా తేడా ఉంది మిస్టర్ కళాధర్.''

''డాక్టర్... మీరు చెప్పేదేంటో నాకు అర్థం కావడం లేదు.''

''ఏం లేదు... ఏ వయసు వారికైనా రాత్రి సమయాల్లో ప్రకృతి సిద్ధంగా మూడు నుంచి నాలుగుసార్లు శృంగార ఉద్దీపనలు కలుగుతాయి. రియల్‌గా సన్‌రైజ్ చూస్తున్నట్టన్నమాట. అదే పగటిపూట ఒక్కోసారి ఒక్కసారి కూడా కోరికలు పుట్టవు. అలాంటప్పుడు కాస్త కష్టపడాల్సి వస్తుంది... ఫోటో ఎంతైనా ఫోటోయే కానీ రియల్ కాదు కదా! రియల్‌గా రాత్రిళ్లు కలిగే సంచలనాలన్నీ స్పృహ లేకుండా నిద్రలో గడిచిపోతే అదో దారి. మేలుకుని ఉండగానే తెలిసి తెలిసి వాటిని అణిచిపెట్టుకుని తెల్లవారే దాకా వాయిదా వేయాల్సి వస్తోంది మీకు.... సో శాడ్.''

''కానీ డాక్టర్...''

''ఐ నో... ఉద్యోగం. లేకపోతే పుడ్డెట్లా? అదిసరే... పూర్వకాలం మునులంతా కీకారణ్యంలోకి పోయి తపస్సు ఎందుకు చేసేవారో తెలుసా? వెలుతురు, శబ్దం రెండూ త్వరగా ఏకాగ్రతను పాడుచేస్తాయి. చాలామంది విద్యార్థులు రాత్రిపూట చదూకోడానికి ఇదే కారణం. నీకేమో అది కుదరడం లేదు.''

''రాత్రిళ్లు చదువుకోని వాళ్లు తెల్లవారు జామున లేచి చదువుకుంటారు కదా!''

''ఎగ్జాక్ట్‌లీ... పాయింట్ పట్టుకున్నావ్.''

''నేను ఆఫీసు నుంచి వచ్చేసరికి తెల్లవారి అయిదున్నర, ఆరవుతుంది డాక్టర్.''

''చూడునాయనా... సూర్యోదయానికి ముందంతా బ్రాహ్మీముహూర్తం. ఆ టైంలో ఏ పనిచేసినా బ్రహ్మాండంగా సక్సెస్ అవుతుందని మన పెద్దాళ్లు




स्टेट बैंक ऑफ हैदराबाद
STATE BANK OF HYDERABAD
वैभवशाली अतीत-उज्ज्वल भविष्य Glorious Past-Brighter Future

చెప్పారు.''

డాక్టర్ ఈ మాట అనగానే సడెన్‌గా గుర్తు కొచ్చింది కళాధర్‌కి. మూర్తి చెప్పిన 'సిక్స్‌సిగ్మాలో సిక్స్ అంటే సిక్స్ ఓ క్లాక్ అన్నమాట.'

''మిస్టర్ కళాధర్... ఏవంటున్నావ్... నాకు వినబడడం లేదు.''

''ఏం లేదు డాక్టర్ మరీ అంత పొద్దున్నే....''

''అవును... పొద్దున్నే పిల్లలు చద్దన్నం తినేవాళ్లు ఇదివరకు రోజుల్లో. నువ్వుకూడా తియ్యటి మజ్జిగ పోసుకుని, మాగాయ పచ్చడేసుకుని నువ్వు కూడా రోజూ లాగించేయ్... ఒంటికి మంచిది. కాకపోతే తినేముందు కాస్తంత ఎక్సర్‌సైజ్ చెయ్యి అంతే!''

''రాత్రంతా నిద్దరుండదు కదా... అలసటగా ఉంటుంది.''

''ప్రపంచంలో ప్రతి జంటా పగలంతా పనిపాటలు చేసుకుని అలిసిపోయినా కూడా ఆఖర్న ఆ కార్యక్రమం ముగించుకునే కదా నిద్దరపోతున్నారు. వాయిదాల పద్ధతైనా, వారానికొకసారైనా ఎప్పుడైనా వరస మారదు. మరో విషయం... ఎంత అలసటగా ఉన్నా పనంతా పూర్తి చేసుకుని పడుకున్నావనుకో, ప్రశాంతంగా నిద్దర పడుతుంది. అదే ఏదైనా పని బాకీ ఉందంటే కలత నిద్రే పడుతుంది. పని, అలసట, నిద్ర. ఇది ప్రకృతి ధర్మం. మీలా ప్రకృతి విరుద్ధంగా ప్రవర్తించే వాళ్లకి కాస్తంత అలసట ఎక్కువే అనుకో. అందుకే ఆహారపు అలవాట్లలో జాగ్రత్తగా ఉండు. అయినా కాలేకడుపుతో శోషొచ్చి పడిలేచి కాపరం ఏం వెలగ బెడతావ్?''

''డాక్టర్...''


''బాధ పడకు... కోప్పడకు. పగటిపూట ఇంట్లో సహకారం లేదంటే, ఉండదు మరి....దాంట్లో మనకంటే ఆడవాళ్లకే ఎక్కువ చికాకులుంటాయ్. పైగా ఆమెకేమో పగలంతా ఉద్యోగం అన్నావ్. మాన్పించేయ్ అని సలహా చెప్పడం ఇవ్వాళా రేపూ అంత మంచిది కాదు. అయినా కౌన్సిలింగ్‌కి వచ్చేటప్పుడు భార్యాభర్తలు ఇద్దరూ వస్తే సరైన పరిష్కారం దొరుకుతుంది కానీ, ఒక్కడివీ వచ్చేస్తే వచ్చే సొల్యూషన్స్ ఇలా అడ్డదిడ్డంగానే ఉంటాయ్.''

''......''

''అంచేత నాకు తెల్సినంత వరకు నీ సమస్యకి ఇదే పరిష్కారం. వర్కవుట్ అవ్వకపోతే వేరే చూద్దాం. అంతా మన బ్రెయిన్‌ని ట్యూన్ చేసుకోవడం మీద ఉంది. అన్నింటికంటే మించి నీకు తగ్గట్లు నీ పార్టనర్‌ని నువ్వే మలుచుకోవాలోయ్. ... తెలుగు రాకపోతే ఇంగ్లీషులో అయినా శృంగారశాస్త్రం స్టడీ చేయ్. 'నువ్వు గొప్ప రసికుడివ'ని ఒక్క ఆడదైనా మెచ్చుకోకపోతే మగజన్మెందుకోయ్ వేస్టు.. ఆ ఒక్క ఆడదీ కట్టుకున్న పెళ్లామే కావడం అన్నింటికంటే ఇంపార్టెంట్. పరాయిచోట అలాంటి ప్రక్రియలకి పాల్పడబోకు. మనసు స్పందించి సుఖించగలిగే తరుణం ఏదైనా పరస్పరం సహకారంతో తనివితీరా అనుభవించు.''

''థాంక్యూ డాక్టర్.''

''ముక్కుకి కనెక్ట్ అయివుండే లింబిక్ సిస్టం శృంగార రసాన్ని ఉద్దీపనం చేసే శక్తి. దీన్ని మేల్కొల్పడానికే మనవాళ్లు మంచానికి మల్లెపూలు కడతారు. ఓ పనిచెయ్యి... ఇంటికి వెళ్లగానే పళ్లు తోంకుని, ఫ్రెష్‌గా స్నానం చేయ్. పొద్దున్నే పూర్తిగా విచ్చిపోయిన పూలు పక్కమీద పెద్ద ఎఫెక్ట్ ఇవ్వవు కానీ, మంచి సెంటేదైనా వేసుకో. వెధవ సిగరెట్ కంపు కొట్టే నోటితో సరసాలకి దిగకు. నీ పార్టనర్‌కి వచ్చేవచ్చే మూడ్‌కాస్తా పోతుంది. రాత్రి తెల్లవార్లూ మెలకువగా ఉంటే గ్యాస్, అల్సర్ల వంటివి పెరిగిపోతాయ్. ఇవి పెరక్కుండా ఉండేందుకు మసాలాలు తగ్గించు. పళ్లు తిను. అన్నింటికంటే ముఖ్యం ఏసీలో దాహం వేయకపోయినా మంచినీళ్లు తాగు.''




''థాంక్యూ డాక్టర్.''

''ఆల్ ది బెస్ట్.''

కౌన్సిలింగ్ పూర్తయింది. డాక్టర్ దగ్గర సెలవు తీసుకుని బైటపడ్డాడు కళాధర్. ఇంతగొప్ప ఉపాయం చెప్పినందుకు మూర్తికి థాంక్స్ చెప్పాలనిపించింది. మొబైల్‌లో మెసేజ్ టైప్ చేశాడు.

sir,
i gor ur sixsigma concept. sigma is +, six is d time. finally sixsigma is sigma@6'o clock. tnk u.

- kaladhar

వెంటనే మూర్తి దగ్గర రిప్లై మెసేజ్ వచ్చింది.

good luck

★★★

''పాపం నా వల్ల చాలా ఇబ్బంది పడ్డావు కదూ!''

''నో ప్రాబ్లం''

''మా అన్నయ్య కూడా బాగా తిట్టాడు.... సారీ.''

''నో ప్రాబ్లం''

''నీ టైమింగ్స్‌లో ట్రబుల్ ఉన్నమాట నిజమే. అయినా నేనే సర్దుకుపోవాల్సింది. కుదరలేదు.''

''నో ప్రాబ్లం''

''దీనికంతటికీ నేనో పరిష్కారం ఆలోచించాను.''

''మళ్లీనా...''

''అవును... ఉద్యోగం రిజైన్ చేస్తున్నాను.''

''హమ్మయ్య''

''ఎంతకాలం అని ఒకళ్ల దగ్గర పనిచేస్తాం. అందుకే సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్ బెస్ట్ అని నిర్ణయించేశాను.''

''ఏం చెయ్యబోతున్నావ్?!''

''మన ఫ్లాట్స్‌లోనే ముగ్గురు పోస్ట్ గ్రాడ్యుయేట్లం కలిసి ఓ ట్యుటోరియల్ కాలేజీ పెట్టబోతున్నాం.''

''కొంపదీసి మన ఫ్లాట్‌లోనేనా?''

''కాదు వన్నాట్ ఫోర్‌లో.''

''బతికించావ్.''

''అంతేమరి. మనం సొంతంగా చేసుకునే పనైతే ఏదైనా మన చేతిలో ఉంటుంది. నా క్లాస్‌ల టైమింగ్స్ అన్నీ నీ టైమింగ్స్‌కి అనుకూలంగా సెట్ చేసేశాను.''

''ఏంటవీ''

''మార్నింగ్ ఫైవ్ టు సెవెన్. ఈవినింగ్ ఫోర్ టు ఎయిట్.''

''చచ్చాం.''

''ఏం... నీకేంటి ప్రాబ్లం?''

''నో ప్రాబ్లం. కానీ ఆ టైమింగ్స్ కొంచెం మార్చుకోవచ్చుగా.''

''కుదరదు. అయినా పొద్దున్న నువ్వు నిద్రపోయే టైం. రాత్రికి ఆఫీసులో ఉంటావు. ఇంకేంటి?''

''సిక్స్ సిగ్మా''

''అంటే?''

''నువ్వు మార్చేసిన నా తలరాత.''